క్లుప్తంగా

'యువతులను వేధిస్తే చర్యలు'

ఆదిలాబాద్‌టౌన్: యువతులను, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని షీటీం ఇన్‌చార్జి సుశీల అన్నారు. శనివారం పట్టణంలోని ఓ కంప్యూటర్ కేంద్రంలోని విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, షీటీం సేవల గురించి వివరించారు. బాల్యవివాహాలు చేస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కాల్ చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో షీ టీం సభ్యులు సత్యమోహన్, తదితరులు పాల్గొన్నారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలి'

తాంసి: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ఆదిలాబాద్ పార్లమెంటరీ కాంగ్రెస్ నాయకులు ఆత్రం భాస్కర్ కోరారు. శనివారం భీంపూర్ మండలంలోని జల్‌కోరి, గుబిడిపల్లి, చింతపల్లి, అందర్‌బంద్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంటచేల్లో పనులు చేస్తున్న కూలీలను కలిసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ, ఉపాధి కూలీలకు 150 రోజుల పని కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంరం కోటేశ్వర్, పసుల చంటి, అన్నుపటేల్, నాగోరావు, జీవన్ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో రాజ్‌వీర్‌లు అన్నారు. శనివారం మండలంలోని రోడ్‌సవర్గాం, చింబోలి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటర్ల చైతన్యం కోసం ఫ్లెక్సింగ్‌లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీవో లక్ష్మణ్, ఆర్‌ఐ నాగోరావు, సీనియర్ అసిస్టెంట్ మీరాబాయి, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి, జాదవ్ కల్యాణి మహేందర్, జంగు పాల్గొన్నారు.

పరీక్షాకేంద్రం కొనసాగించాలి

బేల: బేలలోని కీర్తన డిగ్రీ కళాశాల విద్యార్థులకు పరీక్షా కేంద్రాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగించేలా చూడాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రావు, విద్యార్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. బేలలో ప్రశాంతంగా కొనసాగే డిగ్రీ పరీక్ష కేంద్రాన్ని కాకతీయ యూనివర్సిటీ అధికారులు తొలగించడం సరికాదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రమేశ్‌తో పాటు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి తిరుమల దేవితో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పరామర్శ

బోథ్: బోథ్ మండల కేంద్రానికి చెందిన బన్ని (జస్వంత్) అనే యువకుడు ఇటీవల మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధిత కుటుంబసభ్యులను శనివారం పరామర్శించారు.

బోథ్ మార్కెట్‌లో రైతుల నిరసన

బోథ్: బోథ్ మార్కెట్‌యార్డులో రైతులు శనివారం నిరసన తెలిపారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా జొన్నలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల జొన్న పంట దిగుబడి వచ్చిందని, ప్రభుత్వం మాత్రం ఎకరానికి 8 క్వింటాళ్ల 85 కిలోల మాత్రమే కొనుగోలు చేస్తామనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గొర్ల రాజు యాదవ్, అనిల్ అప్పు, సంజీవ్, భీంరావ్, రవీందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

బోథ్: బోథ్ మండల కేంద్రంలో శనివారం శబరిమాత ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో భక్తులు శోభాయాత్ర చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



ప్రతిభ పత్రాలు అందజేస్తున్న సీడీపీవో

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని సుందరయ్యనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డేను అట్టహాసంగా నిర్వహించారు. అర్బన్ సీడీపీవో వనజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్రంలోని చిన్నారులకు ప్రతిభ పత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు అవినాష్ రెడ్డి, వేణు, యశోద పాల్గొన్నారు.

చేతిపంపులే ఆధారం

- యుద్ధప్రాతిపదికన మరమ్మతులు
- నీటి ఎద్దడి నివారణకు చర్యలు



భుక్తాపూర్‌లో చేతిపంపు మరమ్మతులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ (ఫైల్)

కైలాస్‌నగర్: ఎండలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎండల తీవ్రతతో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయి. మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో సరఫరా కావడం లేదు. దీంతో నీటి సమస్య తీవ్రమవుతోంది. ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేతిపంపుల మరమ్మతులకు ఆదేశాలు జారీ చేసింది. గతంలో వినియోగించిన వాటిని తిరిగి ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించింది. ఈమేరకు రంగంలోకి దిగిన బల్దియా అధికారులు ప్రజల అవసరాలకనుగుణంగా చేతిపంపులకు మరమ్మతులను చేస్తూ.. వినియోగంలోకి తీసుకోస్తున్నారు. దీంతో నీటి సమస్యను కొంత మేర దూరం చేసేలా ఉపయోగపడనున్నాయి.

వినియోగంలోకి చేతిపంపులు..

ఆదిలాబాద్ పట్టణంలో 49 వార్డులుండగా వాటి పరిధిలో 945 చేతిపంపులున్నాయి. గతంలో ఇవి ఆయా కాలనీల ప్రజల అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడేవి. అయితే ప్రతీ ఇంట్లో బోరు వేసుకోవడంతో ఒకటి రెండు కాలనీలు మినహా దాదాపు పలు కాలనీల్లో చేతిపంపుల వాడకం తగ్గిపోయింది. ఫలితంగా వాటిల్లోని పైపులు తుప్పపట్టి పోవడం, పూడిపోవడంతో 97 చేతి పంపులు పనికిరాకుండా పోయాయి. ప్రస్తుతం 848 చేతిపంపులు పని చేస్తున్నాయి. పలు చేతిపంపులు శిథిలావస్థకు చేరాయి. ఈ వేసవిలో గతంలో ఎన్నడూ లేనంతగా నీటి సమస్య తలెత్తుతోంది. కొత్తగా బోర్లు వేసే పరిస్థితి లేదు. దీంతో ప్రజలు మళ్లీ చేతిపంపులపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజల ఫిర్యాదులకు అనుగుణంగా స్పందిస్తున్న బల్దియా అధికారులు యుద్ధ ప్రతిపాదికన చేతిపంపులకు మరమ్మతులు చేస్తున్నారు. తుప్పు పట్టిన, పూడిపోయిన పైపులను తొలగించి వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చుతున్నారు. ఇప్పటి వరకు 150 వరకు చేతిపంపులకు మరమ్మతులను చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు.

వేసవిలో ఇవే ఆధారం..

ఇంట్లో బోరు లేని పట్టణవాసులకు చేతిపంపులు ఎంతో ఆసరా అవుతున్నాయి. బోర్లు ఉన్నప్పటికీ చాలా మంది పట్టణ ప్రజలు నల్లానీటి పైనే ఆధారపడుతున్నారు. కానీ మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో అందక ఇబ్బంది పడుతున్నారు. నిత్యం నల్లా నీటిని వినియోగించే వారికి చేతి పంపులు ఆధారంగా నిలుస్తున్నాయి. వేసవి గడిచే వరకు బల్దియా చేతి పంపులే పట్టణ ప్రజలకు ఆధారంగా కానున్నాయి. చేతిపంపులు పనిచేయకపోయిన, ఏదైనా సమస్య తలెత్తిన తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని మున్సిపల్ డీఈ తిరుపతి తెలిపారు.

'బీజేపీతోనే సుస్థిర పాలన'



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఇచ్చోడ: బీజేపీతోనే సుస్థిర పాటన సాధ్యమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ్‌రావు అమ్టె అన్నారు. శనివారం మండలంలోని దుబార్‌పేట్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గొడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌ను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్, తృప్తి గంగాధర్, దయకర్ రెడ్డి, గట్టు మహేందర్, కిషన్, నరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్ మండలంలోని కరంజి(టి), రాజుల్‌వాడీ గ్రామాల్లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం ఇంటింటికీ తిరుగుతూ.. కరపత్రాలు పంపిణీ చేశారు. మోదీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందని ప్రజలకు వివరించారు. ఆదిలాబాద్ ఎంపీగా నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాకేశ్‌యాదవ్, దేవారెడ్డి, రెడ్డి రమేశ్, స్వామి, అశోక్, గజానన్ పాల్గొన్నారు.

పొన్నారిలో..

తాంసి మండలంలోని పొన్నారి, హస్నాపూర్ గ్రామంలో బీజేపీ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఓటు అభ్యర్థించారు. మండల అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, సుభాష్, సదానంద్, నారాయణ, మహేందర్, పొచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగురవేస్తాం

నేరడిగొండ: ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, మధురనగర్, హనుమాన్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు రాఘవులు, రాజశేఖర్, జాదవ్ పరశురాం, గాదె శంకర్, సర్సాని మహేందర్ రెడ్డి, రాథోడ్ కమల్ సింగ్, భూమేష్, గంగాధర్, శంకర్, కృష్ణ, భీంరావు పాల్గొన్నారు.

బీజేపీ ప్రచార రథం ప్రారంభం

ఇంద్రవెల్లి: బీజేపీ ప్రచార రథాన్ని శనివారం జెడ్పీటీసీ పుష్పలత ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ అభ్యర్థి గొడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు రాథోడ్ రాధిక, మండల అధ్యక్షుడు ఆరెల్లి రాజలింగు, స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ దీపక్‌సింగ్ శేకవత్, తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



ప్రగతి నివేదిక చదువుతున్న అధికారులు

ఇంద్రవెల్లి: ప్రతీ మూడు నెలలకొసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. శనివారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ పోటే శోభాబాయి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉదయం 11:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా.. గంట ఆలస్యంగా ప్రారంభమైంది. సమావేశానికి కొన్నిశాఖల అధికారులు గైర్హాజరు అయ్యారు. ప్రజా ప్రతినిధులు సైతం సమావేశంపై ఆసక్తి చూపలేదు. కేవలం సంతకాలకే పరిమితమయ్యారు. సమావేశంలో ఎంపీడీవో భాస్కర్, తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంఈవో నారాయణ, ఐకేపీ ఏపీఎం రాథోడ్ రామారావు పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత

తాంసి: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన అశోక్ ఫోన్ గత నెల రోజుల క్రితం దొంగిలించబడింది. ఫోన్ దొంగతనం జరిగినట్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా.. పోలీసులు ప్రత్యేకయాప్‌తో మెదక్‌లో గుర్తించి ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. శనివారం భీంపూర్ పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది అశోక్‌కు ఫోన్ అందజేశారు. సిబ్బంది సంతోష్, ముకుంద్, ఉత్తం ఉన్నారు.

జెడ్పీటీసీ వాహనం తనిఖీ

తలమడుగు: మండలంలోని లక్ష్మీంపూర్ చెక్‌పోస్ట్ వద్ద జెడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి వాహనాన్ని పోలీసులు శనివారం తనిఖీ చేశారు. మాల్కుపల్లి, సోనపూర్, లల్‌ఘడ గ్రామాలకు వెళ్తుండగా.. లక్ష్మీంపూర్ గ్రామ సమీపంలోని తనిఖీ చేశారు. మద్యం, డబ్బు రవాణాను అరికట్టేందుకు తనిఖీ చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు.

ఆడే గజేందర్‌కు వడదెబ్బ

నేరడిగొండ: కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్‌కు వడదెబ్బ తగిలింది. శనివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో ప్రైవేట్ వైద్యుడితో చికిత్స చేయించుకున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు.

సన్మానం

నేరడిగొండ: కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ అబ్జర్వర్ శ్రావణ్ ఆదిలాబాద్ వెళ్తుండగా బోథ్ ఎక్స్‌రోడ్ వద్ద శనివారం కాంగ్రెస్ నాయకులు కలిశారు. జిల్లా నాయకులు అశ్విన్‌రెడ్డి, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల మల్లేష్, దౌలత్‌రావు, మహేందర్, మునేశ్వర్ నారాయణ, జాదవ్ వసంత్‌రావు, నాగేందర్, ఎరడ్ల చంద్రశేఖర్, బుక రాములు, ఈర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఆందోళన



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

తాంసి: మండలంలోని పొన్నారి అంతరాష్ట్ర రోడ్డుపై మండల బీజేపీ నాయకులు శనివారం ఆందోళన చేపట్టారు. గ్రామంలోని ఇళ్లపై శ్రీరామనవమి, హనుమాన్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. దేవుడి చిత్రపటాలతో ఉన్న జెండాలను పార్లమెంట్ ఎన్నికల కోడ్ పేరుతో సిబ్బంది తొలగించడం సరికాదన్నారు. దీనికి నిరసనగా బీజేపీ నాయకులు రాస్తారోకో చేపట్టారు. అరగంటకుపైగా రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ లక్ష్మీ, తాంసి ఎస్సై శివరాం అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న నాయకులతో మాట్లాడారు. తిరిగి జెండాలను ఏర్పాటు చేసే విధంగా చూస్తామని హామీ ఇవ్వవడంతో విరమించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సదానంద్, సుభాష్, మహేందర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఇచ్చోడ: అన్నివర్గాల ప్రజల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ముఖరా(బి) ఎంపీటీసీ గాడ్గే సుభాష్, ముఖరా(కె) మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షిలు అన్నారు. శనివారం బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు బీఆర్‌ఎస్ పెద్ద పీట వేసిందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్: బీఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ నారాయణరెడ్డి పార్టీ జెండా ఆవిష్కరించారు. ప్రస్తుతం ప్రజల పక్షాన బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, మల్లెపూలు సుభాష్, ప్రవీణ్ మెడిచేల్మ, సోలంకి సత్యనారాయణ, రఫీ, అరుణ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఓటరు చీటీల పంపిణీ

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె, పాతఎల్లాపూర్ గ్రామాల్లో శనివారం సెక్టోరల్ అధికారి చిక్యాల రత్నాకర్‌రావు పర్యటించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లోని 187, 188, 189, 190, 191వ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటర్ చీటీల పంపిణీని పరిశీలించారు. ఈసందర్భంగా బీఎల్‌వోలకు సూచనలు చేశారు.

కుంటాల మండలంలో..

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు శనివారం ఇంటింటా పోల్ స్లిప్పులు(ఓటరు చీటీలు)ను పంపిణీ చేశారు. లోకసభ ఎన్నికల్లో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కుంటాల నోడల్ అధికారి ఎజాజ్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించుకోవాలి

ఇచ్చోడ: కార్మికులు, కర్షకులు మే డేను ఘనంగా జరుపుకోవాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ కార్మికులతో కలిసి మేడే పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై నాయకులు లక్ష్మణ్, వెంకటేశ్, వినోద్, వన్నెల లక్ష్మణ్, మహేష్, మచ్చ నరేశ్ పాల్గొన్నారు.

యువకుడి రక్తదానం

తాంసి: రక్తహీనతతో బాధపడుతున్న గొల్లఘాట్ గ్రామానికి చెందిన గర్భిణి ఆత్రం రుక్మకు మండలంలోని అర్లి(టి)కి చెందిన రాజు యువకుడు రక్తదానం చేశాడు. మానవతాదృక్పతంతో రిమ్స్ ఆస్పత్రికి వచ్చి రక్తదానం చేశాడు. యువకుడిని కొలాం సంఘం ప్రధాన కార్యదర్శి దిలీప్, అజయ, అనిల్ అభినందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న

తాంసి: మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులకు సహకరించాలని భీంపూర్ వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న అన్నారు. శనివారం భీంపూర్ మండల కేంద్రంలో రైతువేదికలో వైస్ ఎంపీపీ లస్మన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. వ్యవసాయశాఖ ఏఈవో ప్రసాద్ చేపడుతున్న పనులు, రైతుభీమా గురించి వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మండలంలో నీటి సమస్య తలెత్తకుండా నీరు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నీటిసమస్య తలెత్తితే ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. పౌరసరఫరాల శాఖ తరఫున ఆర్‌ఐ అశోక్ వివరించగా.. సభ్యులు కలుగజేసుకొని మండల కార్యాలయానికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వస్తే త్వరగా అందించడం లేదని ప్రశ్నించారు. పత్రాల అందజేయడంతో ఆలస్యం చేయవద్దన్నారు. ఐసీడీఎస్, ఉపాధిహామీ, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీడీవో గోపాల కృష్ణ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ జహూర్ పాల్గొన్నారు.

'కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తలమడుగు: కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి అన్నారు. శనివారం తలమడుగు మండలంలోని లింగి, సోనాపూర్, లక్ష్మీంపూర్, మాల్కుపల్లె, లల్‌ఘడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. గత పదేళ్ల కాలంలో బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. ఆత్రం సుగుణను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, బాబాన్న, రఫీక్, ప్రకాష్ రావు, పోచ్చన్న, విట్టాల్ పాల్గొన్నారు.

బేల: వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని బేల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ మినక సుధాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సిర్సన్న గ్రామంలో ప్రచారం చేశారు. కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, భూమన్న పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని పాత ఉట్నూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటువేసి ఎంపీ అభ్యర్థి సుగుణను గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షుడు ఖయ్యుం, సిరాజ్, కలీం పాషా, మొఖీద్, అజీమొద్దిన్, యుసూఫ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు అశ్విన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గొల్లాపూర్, దేవుల నాయక్‌తండా, సాకెర, సొనాల, కోట (కె) ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లాల్‌రామ్ నాగోరావ్, జలపతి దేవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా

ఆదిలాబాద్‌రూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. శనివారం మండలంలోని పెద్ద మాలెబోరిగాం, చిన్న మాలెబోరిగాం, ధర్మగూడ, కేబీ కాలనీ, చించుఘాట్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ఆనంద్ రావ్, భూపెల్లి శ్రీధర్, రాము పటేల్, శ్యామ్ రావు పటేల్, సెడ్మకి భీంరావు, మెస్రం నాగోరావ్, కుంరం రాజు పటేల్ పాల్గొన్నారు.

'ఓటర్లను భయపెట్టడం సరికాదు'



ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

ఆదిలాబాద్‌టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో తమను గెలిపిస్తేనే పథకాలు కొనసాగుతాయని ఓటర్లను భయపెట్టేలా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాదని ఉందని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని పలువార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక రిక్షా కాలనీలోని శ్రీ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు అలాల్ అజయ్, దాసరి రమేశ్, శివ కుమార్, రాం కుమార్, భరత్, పందిరి భూమన్న, సంద నర్సింగ్, పర్వీన్ సుల్తాన, దమ్మపాల్ పాల్గొన్నారు.

జైనథ్: పార్లమెంట్ ఎన్నికల్లో తమను గెలిపిస్తేనే పథకాలు కొనసాగుతాయని ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించడం సరికాదని బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. శనివారం మండలంలోని జామ్ని గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, పెందూర్ దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యం

ఆదిలాబాద్‌రూరల్: పేదల సంక్షేమం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని ఎంపీపీ గండ్రత్ రమేశ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సెవ్వ జగదీష్, కనక రమణ, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

బోథ్: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సక్కు గెలిపించాలని కోరారు. సాకేర, సూర్యనగర్, నాగుగూడ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు రుక్మాన్ సింగ్, నారాయణరెడ్డి, సత్యనారాయణ, రమణ, మునేశ్వర్, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నార్నూర్: మండలంలోని కొత్తపల్లి- హెచ్ గ్రామంలో జాతీయ బంజారా దీక్ష భూమిని ఆదివారం మంత్రి సీతక్క సందర్శించనున్నట్లు, మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లోఖండే దేవురావు కోరారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో మాట్లాడారు. ఎంపీ ఎన్నికల్లో గెలుపు కోసం చేపట్టాల్సిన చర్యలపై కెరిమెరిలో నిర్వహించే కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు మండలంలోని కొత్తపల్లి- హెచ్ గ్రామంలోని బంజారా దీక్ష భూమి సందర్శించి దీక్ష గురువు శ్రీ సద్గురు ప్రేంసింగ్ మహరాజ్‌ను కలుసుకుంటారని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు బానోత్ గజానంద్‌నాయక్, రాథోడ్ ఉత్తం, బ్రిజ్‌లాల్, షెక్ దాదేఅలీ, దస్తగిర్, గోవింద్, కరీంఖాన్, నసీర్, అశోక్, ప్రకాష్, కొరెళ్ల మహేందర్ పాల్గొన్నారు.